# మీడియా అక్రెడిటేషన్ కార్డులపై రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

## తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'కు ఆమోదం




ఇది కద నిజం, హైదరాబాద్: రాష్ట్రంలోని జర్నలిస్టులకు జారీ చేసే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (G.O.Ms.No.252)ను విడుదల చేసింది. కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా రూపొందించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి**

రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీ (SMAC), జిల్లా స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీ (DMAC)ల పదవీకాలాన్ని రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పడే వరకు ప్రస్తుతం ఉన్న కమిటీలే కొనసాగుతాయని నిబంధనల్లో స్పష్టం చేశారు.

**అక్రెడిటేషన్ కార్డు.. మీడియా కార్డు మధ్య తేడా**

రిపోర్టర్లకు ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు గుర్తింపుగా ఉపయోగపడుతుందని,డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే మీడియా కార్డు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగపడుతుందని ప్రభుత్వం తెలిపింది.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు**

డిజిటల్ న్యూస్ మీడియాకు తొలిసారిగా స్పష్టమైన అర్హతా ప్రమాణాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసే వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల యూనిక్ విజిటర్లు ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా విభాగంలో గరిష్ఠంగా 10 అక్రెడిటేషన్ కార్డులే జారీ చేస్తారు.

**అర్హతా ప్రమాణాలు**

**న్యూస్ పేపర్లు:** కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలకే అక్రెడిటేషన్ అర్హత ఉంటుంది. PRGI రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

**ఎలక్ట్రానిక్ మీడియా:** శాటిలైట్ ఛానళ్లలో కనీసం 50 శాతం వార్తా కంటెంట్ ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం మూడు వార్తా బులెటిన్లు ప్రసారం చేయాలి.

**జర్నలిస్టుల అర్హత:** స్టేట్ లెవల్ అక్రెడిటేషన్‌కు డిగ్రీ లేదా ఐదేళ్ల అనుభవం తప్పనిసరి.

నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారు.

**ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులకు అవకాశం**

15 సంవత్సరాల అనుభవం ఉన్న ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, అలాగే 30 ఏళ్ల అనుభవంతో 58 సంవత్సరాలు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనల్లో పేర్కొన్నారు.

**కమిటీల నిర్మాణం**

రాష్ట్ర కమిటీ (SMAC): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో–చైర్మన్‌గా వ్యవహరిస్తారు. వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు కమిటీలో ఉంటారు.

**జిల్లా కమిటీ (DMAC):** జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు.

**నిబంధనల ఉల్లంఘనపై చర్యలు**

అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని స్పష్టం చేశారు.పోగొట్టుకున్న అక్రెడిటేషన్ కార్డు స్థానంలో డూప్లికేట్ కార్డు పొందాలంటే రూ.250 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# GHMC వార్డుల పునర్విభజనపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

## వార్డుల విభజనలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం




ఇది కద నిజం, హైదరాబాద్:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) వార్డుల పునర్విభజన వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. వార్డుల డీలిమిటేషన్ పూర్తిగా ప్రభుత్వ పరిధిలోకి వచ్చే అంశమని పేర్కొంటూ, ఈ విషయంలో న్యాయపరమైన జోక్యం సాధ్యం కాదని కోర్టు తేల్చిచెప్పింది. GHMC వార్డుల పునర్విభజనను వ్యతిరేకిస్తూ బీజేపీతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు హైకోర్టులో అనేక రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం, డీలిమిటేషన్ ప్రక్రియ ప్రభుత్వ విధాన నిర్ణయమని అభిప్రాయం వ్యక్తం చేసింది. వార్డుల పునర్విభజనపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ప్రభుత్వం ఇప్పటికే కల్పించిందని, ఆ ప్రక్రియలో భాగంగా సూచనలు, అభ్యంతరాలు పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని కోర్టు వ్యాఖ్యానించింది.

# బాయిస్ టౌన్లో క్రిస్టస్ వేడుకలో ప్రిన్సిపల్ బ్రదర్ శౌరెడ్డి.వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆరోగ్యం



ఇది కద నిజం, బహదురురా: యేసు క్రీస్తు సర్వ మనవాళికి ప్రేమను పంచటానికి మరియు పాపులను రక్షించి శాంతి నేమ్మది ఇవ్వటానికి లోకనికి వచ్చారని సెంయిట్ మార్క్ బాయిస్ టౌన్ వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆరోగ్యం అన్నారు. జహనుమలోని సెంయిట్ మార్క్ బాయిస్ టౌన్ హై స్కూల్లో సోమవారం మధ్యాహణం క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపల్ బ్రదర్ శౌరెడ్డితో కలసి మాట్లాడుతు... క్రిస్టమస్ అందరు కలసి జరుపుకునే పండగన్నారు. ప్రతి సంవత్సరం స్వఛ్ఛంధ సంస్థలలోని నీరుపేద విధ్యార్ధులకు బహమతులను అందజేస్తున మన్నారు. వేడుకలలో పాఠశాల విధ్యార్ధులతో క్రిస్టమస్ గీతాల ఆలపన చేశారు. ఈ కార్యక్రమంలో మీడియ ఇన్చార్చ్ ఓం ప్రకాష్ దిల్లికర్. కల్పన దేవి శర్మతో పాటు విద్యార్ధులు పాల్గోన్నారు.

# జనవరి 2 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు




ఇది కద నిజం, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను జనవరి 2 నుంచి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా మంత్రులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలు, రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు సమాచారం. అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా అసెంబ్లీలో స్పష్టమైన కార్యాచరణపై ప్రభుత్వం చర్చించనుంది. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయంగానే కాకుండా న్యాయపరమైన, పరిపాలనా కోణాల్లో కూడా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# దిల్లీకి పయనమైన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



ఇది కద నిజం,హైదరాబాద్ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ శీతాకాల విడిది ముగిసింది. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి.. తాజాగా ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# 45 టీఎంసీలు చాలని ఢిల్లీకి లేఖ రాస్తారు.. ఇప్పుడేమో మాకేం తెలియదని బుకాయిస్తారా..!



ఇది కద నిజం, హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ వాపస్ వచ్చి ఏడు నెలలైనా ఎందుకు మౌనంగా ఉన్నారు? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు 45 టీఎంసీలు చాలు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి లేఖ రాసిండని, ఈ విషయం తెలిసి కూడా సిగ్గులేకుండా 'మేం రాయలేదు' అని సీఎం రేవంత్ అంటున్నారని హరీశ్ ధ్వజమెత్తారు.

తెలంగాణ భవన్‌లో ఆదివారం కేసీఆర్ ప్రెస్‌మీట్‌తో ఉలిక్కిపడి.. చిట్‌చాట్‌లో అబద్దాలను వల్లెవేసిన సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. 'పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ వాపస్ తెస్తవు, 45 టీఎంసీలు చాలు అంటవు. ఇదంతా ఎవరి డైరెక్షన్.. చంద్రబాబు డైరెక్షనా? అనేది రాష్ట్ర ప్రజలకు తెలియాలి. బీఆర్ఎస్ సంధిస్తున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా చిల్లర వాగుడు ఎందుకు? 45 టీఎంసీలు చాలు అని నువ్వు లెటర్ రాసావు.. మళ్లీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నావు' అని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను హరీశ్ రావు ఆధారాలతో సహ బయటపెట్టారు.

అంతేకాదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడకముందే ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ 1గా ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. 'నువ్వు రాకముందే ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉంది. 2022-23 లోనే 258 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ధాన్యం సేకరణలో కూడా 2020-21లో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రికార్డు నెలకొల్పినం' అని హరీశ్ రావు ఆధారాలను చూపించారు.

# నరెడ్కో తెలంగాణ 30వ వార్షికోత్సవ వేడుకలు



ఇది కద నిజం :నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో ), తెలంగాణ సభ్యులు తమ 30 సంవత్సరాల వార్షికోత్సవాన్ని నిర్వహించకునేందుకు సిద్ధమయ్యారు. మొదటగా 1995లో స్థాపించబడిన నరెడ్కో సంస్థ రాష్ట్ర శాఖ దాని ప్రత్యక్ష వాటాదారుల భాగస్వామ్యం ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో కీలక పాత్ర పోషించింది.

ప్రభుత్వం,పరిశ్రమ, కొనుగోలుదారుల మధ్య అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడం ద్వారా, నరెడ్కో తెలంగాణ పారదర్శక, విధాన-అనుగుణ్య, వృద్ధి-ఆధారిత రియల్ ఎస్టేట్ వాతావరణాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ప్రధాన వార్షిక ప్రాపర్టీ షోలు, ఇతర పరిశ్రమ వేదికల ద్వారా, అసోసియేషన్ అర్థవంతమైన సంభాషణను ప్రారంభించింది.

మౌలిక సదుపాయాల అభివృద్ధితో ముడిపడిన విధాన సంస్కరణలకు మద్దతు ఇచ్చింది. నగర రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహదపడింది. విశ్వసనీయ డెవలపర్లు, ధృవీకరించబడిన ప్రాజెక్ట్‌లకు ప్రాప్యతను అందిస్తూ, పారదర్శకత, నైతిక పద్ధతులు, నియంత్రణ అవగాహనను ప్రోత్సహించడం ద్వారా ఇది గృహ కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడుతుంది. ఫ్లాట్‌లు, విల్లాలు, ప్లాట్‌లు లేదా ఇళ్లను కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారులు తగిన సమాచారంతో, నమ్మకంగా నిర్ణయాలు తీసుకునేలా సాధికారికతను అందిస్తుంది.నేడు, నరెడ్కోలో తెలంగాణలోని ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లతో సహా 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు - ఇది నరెడ్కో ఒక పటిష్టమైన స్వీయ-నియంత్రణ సంస్థగా పరిణామం చెందింది అనడానికి నిదర్శనం. హైదరాబాద్ నివాస, వాణిజ్య ఆస్తులకు ఒక ప్రీమియం కేంద్రంగా ఎదుగుతున్న సందర్భంలోనరెడ్కో తెలంగాణ రాష్ట్రానికి తన సేవలను అందిస్తూనే ఉంటుంది.దీనితో కలసి పని చేసే వారు కూడా ఈ మహానగరంతో పాటు అభివృద్ధి చెందేలా చూస్తుంది. రాబోయే మరో 30 ఏళ్లు కూడా ఈ ప్రస్థానం కొనసాగాలని ఆశిస్తోంది.